


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 40 | 19-04-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు



- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

2లో



మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు.

మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు.



## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది.

2



## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు.

2



## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు.

2

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

- కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్
- ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



వార్త 2లో

## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది.



వార్త 2లో



## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన

2లో

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

### కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్

### ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

### బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి

### ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి

### కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ సూచన

### కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు

### 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

### సమాఆనం చెప్పుకోలేని స్థితిలో విపక్షాలు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ,

నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉయోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోదీని జాదుగర్ అంటూ అవమానించారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

### బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం

### దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం

### చిత్తశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి

### అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది

### బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదరుదెబ్బలు తప్పవు

### తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది

### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

### పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు

### ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు

### రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు

### రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్

### జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన

జగిత్యాల అక్షరకలం ప్రతినిధి

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8



మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని



ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక



అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ,



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

### డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు

### అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం

### తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

చెన్నై,

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి



అక్షర కలం మహబూబ్నగర్



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వీసీ అనంతరము జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మధుసూదన్ నాయక్, అదనపు కలెక్టర్ రెవిన్యూ హరిప్రియ,సి.పి.ఓ రవీందర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ....

## హెల్మెట్‌తో జీవితం రక్షణే లక్ష్యం

'అరైవ్ అలైవ్'తో మహబూబ్‌నగర్‌లో చైతన్య జ్వాలలు

మంత్రులతో విద్యార్థుల మానవహారం, బైక్ ర్యాలీ

ట్రాఫిక్ అవగాహన పార్క్ ప్రారంభం







మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18. అక్షర కలం :

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం మహబూబ్‌నగర్‌లో ఉత్సాహంగా సాగింది. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. పంచవటి విద్యాలయంలో విద్యార్థులతో కలిసి మంత్రులు మానవహారం నిర్వహిస్తూ 'రోడ్డు నిబంధనలు పాటిస్తాం -- ప్రమాదాలను తగ్గిస్తాం' అనే నినాదాలతో చైతన్యం నింపారు. అనంతరం 'చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్'ను ప్రారంభించి, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, స్కూల్, హాస్పిటల్ జోన్లు, యూ-టర్న్ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్‌లో విద్యార్థులు, స్థానికులు పాల్గొని వైద్య సేవలు పొందారు. సీపీఆర్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అత్యవసర సమయంలో ప్రాణాలను ఎలా కాపాడాలో వివరించారు. ముందుగా ఎం.వి.ఎస్ డిగ్రీ కాలేజీ నుంచి పంచవటి విద్యాలయం వరకు మంత్రులు బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం తప్పనిసరి అని వాహనదారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే విషాదాన్ని విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శించి అందరినీ కదిలించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యకు కొత్త దిశ... మహబూబ్‌నగర్ డీఐఈఓగా సి. రమణి బాధ్యతలు స్వీకరణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18. అక్షర కలం

: జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యాభివృద్ధికి కీలకమైన అడుగు పడింది. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా (డీఐఈఓ) సి. రమణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యాధికారిగా సేవలందించిన రమణిని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ మహబూబ్‌నగర్‌కు బదిలీ చేశారు. ఇంతవరకు ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్ నుంచి ఆమె అధికార బాధ్యతలను స్వీకరించారు. నూతన డీఐఈఓగా బాధ్యతలు చేపట్టిన రమణిని పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఎటువంటి రాజీ పడబోనని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషితోనే విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో నూతన అధికారిణి చర్యలు కీలకంగా మారనున్నాయని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## రేవంత్ దేశ ప్రజలను ఏకం చేశారుజీర్ణించుకోలేక పోతున్న హరీష్ రావు

తేజస్వీ వ్యాఖ్యపై నిరసన తెలిపింది మేమే

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి విమర్శించారు. 'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరని అంటూ మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రాజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కలలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు భావించారు' అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలో హరీశ్ రావు వేరే పార్టీల నాయకుల ఇళ్లకు వెళ్లలేదా అని ఎంపీ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్ విధానం క్రాస్ బీడ్ అంటున్న హరీశ్ రావు... అసలు బీఆర్ఎస్ విధానం క్రాస్ బీడ్ అంటూ వ్యాఖ్యానించారు. క్రాస్ ఓటింగ్ చేసి తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని విమర్శించారు. కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మాట్లాడారని ఎంపీ తెలిపారు. తాను స్వయంగా స్పీకర్ వద్ద సమయం తీసుకుని వెళ్లి తేజస్వి సూర్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఆందోళన చేశామని... స్పీకర్‌ను కలిసి తేజస్వి సూర్యపై ఫిర్యాదు చేశామని తెలిపారు. రేవంత్ రెడ్డి మళ్లీ, మళ్లీ ఉండాలి... కేసీఆర్ ఎప్పటికీ ఫామ్ హౌస్‌కు పరిమితం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గత బీఆర్ఎస్ పాలన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసని.. మీ కుటుంబ పాలనతో తెలంగాణకు ఎప్పటికీ మర్చిపోలేని గాయం అయిందంటూ ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన

ఏలూరు,

పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పులి సంచారం కారణంగా గ్రామస్తులు, అలాగే పోలవరం ప్రాజెక్ట్ కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అలాగే పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం

కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు

హైదరాబాద్,

పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు.మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు. ఉత్తర భారతదేశానికి ఎక్కువ సీట్లు ఇచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని చెప్పుకొచ్చారు. బీజేపీ నియంతృత్వ పోకడకు చెక్ పడిందన్నారు. ఈ బిల్లు వీగిపోవాలనే డీ లిమిటేషన్‌తో ముడిపెట్టారని తెలిపారు. తెలంగాణలో రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కుల గణన చేశారని పేర్కొన్నారు. కిషన్‌రెడ్డికి మహేశ్ కుమార్ గౌడ్ సవాలు విసిరారు. జై శ్రీరామ్ అనకుండా కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తే మిషన్ రెడ్డికి శ్రీరాముడు కావాలని విమర్శించారు. జై శ్రీరామ్ అనకుండా తాను చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసి కిషన్‌రెడ్డి గెలవగలరా..? అని నిలదీశారు. జై శ్రీరామ్ అనకుంటే బీజేపీకి మనుగడ లేదని అన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-6
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ (1) రూల్ 19 ప్రకారం)
మరియు
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)

ప్రాథమిక నోటిఫికేషన్

గెజిట్ నెం.జి1/49/2024 తేది: 31.03.2026
గెజిట్ నెం.ఎఫ్/113/2024 తేది: 26.03.2026

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్గొండ జిల్లా, పి.కె. మల్లెపల్లి, గ్రామము చింతపల్లి మండలం విస్తీర్ణం ఎ. **20.13** గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా కిష్టరాయినిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణము నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

తెలంగాణ ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్. నం.39 ఇరిగేషన్ ఌ కాడ్ (ఎల్.ఎ, ఆర్ ఌ ఆర్/ఎ2) డిపార్ట్‌మెంట్ తేది: 30.06.2017 జారీ చేసినారు. అట్టి జి.ఓ. నందు డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ సెక్షన్ 10ఎ చట్టం నెంబర్ 21/2017, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని చాప్టర్-II మరియు చాప్టర్ III నుండి మినహాయించబడినది.

కావున పునరావాస మరియు పునర్నిర్మాణం కొరకు నల్లగొండ జిల్లా, పి.కె.మల్లెపల్లి గ్రామము, చింతపల్లి మండలంలో విస్తీర్ణం ఎ. **20.13** గుం.ల భూమి ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారిచేయనైనది.

షెడ్యూలు

మండలం:చింతపల్లి గ్రామం: పి.కె.మల్లేపల్లి

| క్రమ సంఖ్య | సర్వే నెం/భూమి స్వభావం హక్కు స్వభావం | విస్తీర్ణం (ఎ.గుం) | భూమిని కోల్పోయే రైతు పేరు తండ్రి/భర్త పేరు | భూమిపై చెట్లు/ పైప్‌లైను /బావి/బోరు/ ఇతరములు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 80 మెట్ట ప్రభుత్వ భూమి విస్తీర్ణం ఎ.14.13 గుం.లు | 2.00 | చక్కని అలివేలు తండ్రి హనుమంతు | |
| 2 | | | చక్కని లక్ష్మమ్మ తండ్రి వెంకటయ్య | |
| 3 | | 2.39 | చక్కని యాదగిరి తండ్రి హన్మంతు | |
| 4 | | 1.00 | వాకిటి వెంకటయ్య తండ్రి సోమయ్య | |
| 5 | | 1.20 | మోర మంగమ్మ తండ్రి వెంకటయ్య | |
| 6 | | 1.05 | మోర రామచంద్రం తండ్రి మల్లయ్య | |
| 7 | | 1.03 | కూరపాక యాదమ్మ తండ్రి ముత్తయ్య | |
| 8 | | 0.28 | ఘనిపల్లి లక్ష్మమ్మ తండ్రి గణేష్ | |
| 9 | | 0.31 | ఘనిపల్లి నర్సయ్య తండ్రి చంద్రయ్య | |
| 10 | | 0.30 | ఘనిపల్లి లాలయ్య తండ్రి ఎల్లయ్య | |
| 11 | | | కీ.శే. ఘనిపల్లి చిన్న రామయ్య తండ్రి ఎల్లయ్య | |
| 12 | | | కీ.శే. ఘనిపల్లి నర్సయ్య తండ్రి ఎల్లయ్య | |
| 13 | | | కీ.శే.ఘనిపల్లి కృష్ణయ్య తండ్రి ఎల్లయ్య | |
| 14 | | | ఘనిపల్లి పెద్ద రాములు తండ్రి ఎల్లయ్య | |
| 15 | | 0.33 | ఘనిపల్లి అంజయ్య తండ్రి సర్వయ్య | |
| 16 | | | ఘనిపల్లి కృష్ణయ్య తండ్రి సర్వయ్య | |
| 17 | | | ఘనిపల్లి రాములు తండ్రి సర్వయ్య | |
| 18 | | | ఘనిపల్లి సాయమ్మ తండ్రి సర్వయ్య | |
| 19 | | | ఘనిపల్లి సాయిలమ్మ తండ్రి బక్కయ్య | |
| 20 | | | ఘనిపల్లి లాలమ్మ తండ్రి కొండయ్య | |
| 21 | | 0.36 | ఘనిపల్లి చంద్రకళ తండ్రి మైసయ్య | |
| 22 | | | కీ.శే. ఘనిపల్లి బజారు తండ్రి మల్లయ్య | |
| 23 | | | ఘనిపల్లి భీమయ్య తండ్రి మల్లయ్య | |
| 24 | 44 మెట్ట ప్రభుత్వ భూమి విస్తీర్ణం ఎ.6.00 గుం.లు | 1.00 | నారిమళ్ళ నర్సమ్మ తండ్రి కిష్టయ్య | |
| 25 | | 2.00 | పందుల రాములు తండ్రి రామచంద్రం | |
| 26 | | 0.10 | వడ్లకొండ సత్తయ్య తండ్రి సోమయ్య | |
| 27 | | 0.10 | వడ్లకొండ జంగయ్య తండ్రి సోమయ్య | |
| 28 | | 0.10 | వడ్లకొండ వెంకటయ్య తండ్రి సోమయ్య | |
| 29 | | 0.10 | వడ్లకొండ యాదయ్య తండ్రి సోమయ్య | |
| 30 | | 2.00 | బుచ్చాల కిష్టయ్య తండ్రి బుచ్చయ్య | |
| | **మొత్తము** | **20.13** | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వమండలాధికారి, దేవరకొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్గొండ గారు రాజస్వమండలాధికారి, దేవరకొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబందించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబందిత భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ/ రాజస్వమండలాధికారి, దేవరకొండ గార్లకు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

**రాజస్వ మండలాధికారి,** భూసేకరణ అధికారి, దేవరకొండ
**అదనపు కలెక్టర్,** నల్లగొండ
**జిల్లా కలెక్టర్,** నల్లగొండ

DIPR RO.105/LA/PP-Publication/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !

**మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు.**

ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతున్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ÷ూజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత




లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

# గిరిజన విద్యార్థుల సమస్యలపై జాతీయ గిరిజన కమిషన్ సభ్యునికి వినతి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18. అక్షర కలం : జిల్లాలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా, సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం గిరిజన విద్యార్థి సేవా సంఘం ప్రతినిధులు జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన కమిషన్ సభ్యునిని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయ పరిశోధక విద్యార్థి రామావత్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి గిరిజన విద్యార్థుల సమస్యలను వివరంగా వివరించింది. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ఉప కలెక్టర్ ఎరుకల బాలయ్య కమిషన్ సభ్యునికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా అవకాశాల లోపం, పోటీ పరీక్షలకు సరైన శిక్షణ అందకపోవడం, ప్రభుత్వ పథకాల అమలులో ఆలస్యం వంటి సమస్యలను ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా జిల్లాలో గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఉన్నత విద్యలో అవకాశాలు పెంచాలని కోరారు. అలాగే ప్రభుత్వ





పాఠశాలల్లో చదువుతున్న దళిత, గిరిజన విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ నిధుల ఆలస్యం వల్ల అనేక మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల వసతి, భోజనం, పాఠ్య పుస్తకాలు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో కూడా అనేక లోపాలు ఉన్నాయని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సదుపాయాలను బలోపేతం చేయడం అత్యవసరమని ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సమస్యలపై స్పందించిన జాటోత్ హుస్సేన్ నాయక్ సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, గిరిజన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొయిల్‌కొండలో చిన్నారుల సంబరాలు

**యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వైభవంగా నిర్వహణ**




కొయిల్‌కొండ. ఏప్రిల్ 18.అక్షర కలం : స్థానిక వీరభద్ర మోడల్ హై స్కూల్‌లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణం చిన్నారుల కిలకిలారావాలతో కళకళలాడింది. ప్రత్యేక దుస్తుల్లో మెరిసిన చిన్నారులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఐ తిరుపతి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు రాజేష్, శేఖర్ హాజరై విద్యార్థులను అభినందించారు. చిన్నారులు జీవితంలో మొదటి మెట్టును విజయవంతంగా అధిరోహించారని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు, ప్రగతి పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. చిన్నారుల పాటలు, నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు హాజరైన వారిలో నుంచి కరతాళధ్వనులు వెల్లువెత్తాయి. కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయ బృందం పాఠశాల యాజమాన్యాన్ని శాలువాలతో సత్కరించగా, యాజమాన్యం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని ఘనంగా సన్మానించింది. తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ రాష్ట్రీయ సమ్మాన్ పురస్కారం అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు భీమ్ పుత్ర శ్రీనివాస్ జల్లంపల్లి

**మందమర్రి, ఏప్రిల్ 18 అక్షర కలం:**



పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ఉపాధ్యాయుడు డాక్టర్ భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్స్ అఫ్ ఇండియా ఈ–మ్యాగజైన్స్ లో చోటు సంపాదించడం తోపాటు గ్లోబల్ ఐకాన్స్ అఫ్ ఇండియా వారి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్రీయ సమ్మాన్ – 2026 పురస్కారాన్ని సైతం అందుకున్నారు. ఈ మేరకు భీం పుత్ర శ్రీనివాస్ ను అభినందిస్తూ, నిర్వాహకులు అవార్డును అందించడం తోపాటు సర్టిఫికెట్, మెడల్, జ్ఞాపికను శనివారం పోస్టు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భీం పుత్ర శ్రీనివాస్ కు సంబంధించి తమ మ్యాగజైన్ లో కథనాన్ని సైతం ప్రచురించారు. మండలంలో నివసిస్తున్న డాక్టర్ భీంపుత్ర శ్రీనివాస్ జలంపల్లి విద్యా రంగంలో 25 సంవత్సరాలకు పైగా సేవలందించిన అంకితభావం గల, అనుభవజ్ఞుడైన ఉపాధ్యాయుడిని కొనియాడారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా వ్యవహరించే విధానానికి ప్రసిద్ధి చెందిన ఆయన, పాఠశాల యూనిఫాంలో విద్యార్థులతో పాటు బోధించడం ద్వారా క్రమశిక్షణను, సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, యూనిఫాం టీచర్ గా ప్రాచుర్యం పొందారని తెలిపారు. క్షేత్రస్థాయి పని, ఆచరణాత్మక అభ్యాసం, చేస్తూ నేర్చుకోవడం, వంటి వినూత్న బోధనా పద్ధతులలో ఆయనకు నైపుణ్యం కాలదన్నారు. అదే విధంగా భీం పుత్ర శ్రీనివాస్ విద్యా విషయాలకు అతీతంగా, కోవిడ్–19, ఆరోగ్య విద్య, అవయవ, శరీర దానం వంటి సామాజిక అవగాహన కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. అనేక పురస్కారాలతో సత్కరించబడిన డాక్టర్ భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లి విలువ ఆధారిత విద్య, సామాజిక బాధ్యత, సంపూర్ణ అభివృద్ధి పట్ల తనకున్న నిబద్ధతతో యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నారన్నారు. ఈ సందర్భంగా భీం పుత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరి ఆశీస్సులతో అంబేద్కర్ పేరుతో పురస్కారం లభించడం సంతోషంగా ఉందని, తన వెన్నంటి ఉంటూ, ఎల్లప్పుడూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్లోబల్ ఐకాన్స్ అఫ్ ఇండియా నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్స్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్రీయ సమ్మాన్ పురస్కారం అందుకున్న భీం పుత్ర శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతాం

**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఇంటిని ముట్టడించిన బిజెపి నాయకులు**

**అడ్డుకున్న పోలీసులు, బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన, రాస్తారోకో**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18:**



చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశ్యంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీ బిల్లును వ్యతిరేకించిందని, మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని బిజెపి మహిళా నాయకులు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో గల ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకొని భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మంచిర్యాల పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, మహిళా నాయకురాలు మాట్లాడుతూ, 1996 మహిళా రిజర్వేషన్ల బిల్లును అప్పటి ప్రధాని హెచ్డి దేవగౌడ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిందని, నాటి దేవగౌడ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు అవసరం కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అది చట్టంగా మారకుండా అడ్డుకుందని ఆరోపించారు. అదేవిధంగా 1998, 1999, 2002, 2003లో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజపేయి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు సార్లు మహిళా బిల్లును తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఈ బిల్లులో రెండింట మూడవ వంతు మెజార్టీ కోసం కాంగ్రెస్ మద్దతు కీలకం కావడంతో ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ బిల్లును అడ్డుకుంటుందని మండిపడ్డారు. 2017లో బీజేపీ యూపీఏ ప్రభుత్వం మద్దతు ఇచ్చి, రాజ్యసభలో బిల్లును ఆమోదింప చేసింది కాని, లోక్ సభలో కాంగ్రెస్ వెనకడుగు వేసి, బిల్లును ముందుకు తీసుకు రాకుండా అడ్డుకుందన్నారు. దీంతో మరోసారి బిల్లు నిలిచిపోయిందన్నారు. 2023లో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిందని, స్పష్టమైన మెజార్టీ ఉండటంతో కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం తప్ప మరో మార్గం లేకుండా పోయిందని, అది కేవలం రూప కల్పితం మద్దతు మాత్రమే అని తెలిపారు. ఆ 2023 చట్టం ప్రకారం 2026 జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే బిల్లు అమలు చేయాల్సి ఉండగా, 2026 ప్రతిపాదన పరిస్థితిని పూర్తిగా మార్చి వేసి, 2029 ఎన్నికల నుంచి అమలు చేయాలని స్పష్టం చేసింది. దీంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పెడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లు నిజంగా అమల్లోకి రావాల్సిన సమయం రాగానే కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షం మరోసారి బిల్లును అడ్డుకుని, తన వక్రబుద్ధి చూపించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా నాయకులు బేర సత్యనారాయణ, మహిళ నాయకురాలు పచ్చ స్వప్న, మోతె సుజాత, మంద స్వాతి, సురచి స్వాతి, జిట్టవేణి రేణుక, బొంగాని శిరీష, బైరం లక్ష్మి, నాయకులు అమిరిశెట్టి రాజు, సత్రం రమేష్, కుర్ర చక్రవర్తి, పొన్నవేని సదయ్య, చిరంజీవి, బద్రి శ్రీకాంత్, రమణవేణి శ్రీనివాస్, నేరేడుగుండు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

**ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు**

**"అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా కలెక్టర్ అనుదీప్ గారు మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**






నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గారు ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న గౌరవనీయ జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్న అభిషేక్ శర్మ



పంజాబ్ లయన్.. అభిషేక్ శర్మ అంటేనే మైదానంలో సిక్సర్ల వర్షం గుర్తుకు వస్తుంది. క్రీజులోకి వచ్చాడంటే చాలు.. బౌలర్ ఎవరైనా లెక్కచేయకుండా బంతిని బౌండరీ అవతలకు పంపించడమే లక్ష్యంగా విరుచుకుపడాడు. 2024 ఐపీఎల్‌లో చెలరేగిపోయిన ఈ యువ సంచలనం.. తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులను వణికించాడు. స్ట్రైక్ రేట్‌లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ.. టీమ్ ఇండియాకు భవిష్యత్ స్టార్‌గా ఎదిగాడు. కానీ ఇప్పుడు ఏమైంది.. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్నాడు. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో 16వ సారి డక్ అయ్యాడు. క్రికెట్లో.. గోల్డెన్ డక్ అంటే ఏ బ్యాటర్ కైనా ఓ పీడకల అనే చెప్పాలి. కానీ సన్ రైజర్స్ యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మకు మాత్రం ఇది కామన్ అయిపోయింది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి బంతికే భారీ షాట్ కు ప్రయత్నించి బౌండరీ దగ్గర రవి బిష్నోయ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో ఐపీఎల్ కెరీర్ లో తన తొలి గోల్డెన్ డక్ ను ఖాతాలో వేసుకున్నాడు. అభిషేక్ శర్మకు, సున్నాకు మధ్య ఉన్న బంధం ఈ ఏడాదితో మరింత గట్టిపడింది. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని సృష్టిస్తున్నాడు. కేవలం 18 ఇన్నింగ్స్‌ల్లోనే 7 సార్లు ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక సార్లు డకౌట్ అయిన భారతీయుడిగా రోహిత్ శర్మ (6) సంజు శామ్సన్ (6) రికార్డులను బద్దలు కొట్టాడు అభిషేక్. 2026లో అభిషేక్ డక్ యాత్ర: న్యూజిలాండ్ సిరీస్ లో 2 సార్లు, టీ 20 ప్రపంచ కప్ లో 3 సార్లు.. అందులో హ్యాట్రిక్ డకౌట్లు కూడా ఉన్నాయి.. ఐపీఎల్ 2026 సన్ రైజర్స్ హైదరాబాద్ పై ఒకసారి.. ఇప్పుడు రాజస్థాన్ పై మరోసారి సాగింది. అయితే అభిషేక్ బ్యాటింగ్ శైలి ఒక గ్యాంబ్లింగ్ లాంటిది. క్రీజులోకి రావడం.. బ్యాట్ ఝులిపించడం.. దొరికితే సిక్సర్, లేదంటే డ్రెస్సింగ్ రూమ్ కి వెళ్లి సెల్ఫీ తీసుకోవడం. ఇదే అతనికి శాపంగా మారింది. తన మొత్తం టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 16 సార్లు డకౌట్ అయ్యాడు. 82 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 165 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 2000 పరుగులు చేసిన సత్తా ఉన్నప్పటికీ.. నిలకడ లేని ఆట తీరు ఫ్యాన్స్‌ను టెన్షన్ పెడుతోంది. గతంలో కూడా అభిషేక్ ఇలాగే తడబడ్డాడు. మొన్నటి వరల్డ్ కప్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్ అయిన తర్వాత.. సూపర్ ఎయిట్స్‌లో 55, ఫైనల్‌లో 52 పరుగులతో టీమ్ ఇండియాను ఆదుకున్నాడు. అంటే.. ఇతను కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొడతాడు. కానీ అది ఎప్పుడు జరుగుతుందో దేవుడికే తెలియాలి. ప్రస్తుతానికి మాత్రం ఈ జీరోల హోరు నుంచి బయటపడి.. ఎస్ఆర్‌హెచ్‌కి పవర్‌ఫుల్ స్టార్ట్ ఇవ్వడమే అభిషేక్ ముందున్న అతిపెద్ద సవాలు అని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.







# బుమ్రాకు రవిచంద్రన్ అశ్విన్ మద్దతు

ముంబై ఇండియన్స్ ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. గత ఐదు ఐపీఎల్ ఇన్నింగ్స్‌ల్లో అతడు ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ఈ వికెట్ల కరువు రెండు సీజన్ల పాటు కొనసాగుతోంది. ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్‌తో పాటు, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్ లేకుండానే వెనుదిరిగాడు. అయితే, ఈ గణంకాలపై టీమ్ ఇండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరంగా స్పందించాడు. బుమ్రాను విమర్శించడం సరికాదని, ఆయన విలువ.. వికెట్లలో కాకుండా పరుగుల నియంత్రణలో ఉందని స్పష్టం చేశాడు.తాజా గణాంకాల ప్రకారం, బుమ్రా ఏకంగా 122 బంతుల నుండి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇదే అత్యంత సుదీర్ఘమైన వికెట్ లేని సమయం. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్లు దక్కించుకోలేకపోయాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




# టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

## నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి


భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.



# వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ–డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు.



# కృష్ణావతారం మూవీ ట్రైలర్ విడుదల

మధురలోని అత్యంత పవిత్రమైన శ్రీ కృష్ణ జన్మభూమి వేదికగా 'కృష్ణావతారం' చిత్ర ట్రైలర్ గ్రాండ్‌గా విడుదలైంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు హార్దిక్ గజ్జర్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి పాత్రలో సిద్దార్థ్ గుప్తా నటిస్తుండగా, రాధగా సుష్మిత భట్, సత్యభామగా సంస్కృతి జయాన, రుక్మిణిగా నివాషిని కృష్ణన్ కనిపించబోతున్నారు. క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు అథశ్రీకథ మోషన్ పిక్చర్స్ పతాకాలపై సజన్ రాజ్ కురుప్, శోభా సంత్, పూనమ్ ష్రాఫ్, పార్థ గజ్జర్ ఈ భారీ పౌరాణిక చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ కపాడియా, రామ్ మోరి, అద్భుతమైన విజువల్స్ అందించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం సేకరణలో "మిల్లర్ల" పెత్తనం చెల్లదు

## రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హెచ్చరిక

### రైతులను ఇబ్బంది పెడితే అధికారులదే బాధ్యత

### ధాన్యం అమ్మకంలో కొత్త నిబంధనలు

### మిల్లులకు వెళ్లాల్సిన అవసరం రైతులకు లేదు

### కొనుగోలు కేంద్రాల్లోనే

### అంతా పరిష్కారం

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు... కోదండ రెడ్డి

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని ,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శనివారంరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం









సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు, తరుగు, తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు ,అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లొనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ, తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**అక్షరకలం చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంమండలం, జనగాం గ్రామంలో పిఎసిఎస్ నారాయణపురం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లకు సరియైన ధర అందిస్తామని చెప్పారు.రైతులు ఎండ తీవ్రత దృష్ట్యా టెంటు సదుపాయాన్ని,మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,జనగాం సర్పంచ్ లోడె రఘు,వాచ్య తండా సర్పంచ్ వాంకుడోతు శోభ సుధాకర్ నాయక్,గంగ మూల తండా సర్పంచ్ లచ్చు నాయక్,కడప గండి తండా కరంటోతు రాము నాయక్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిచ్చు నాయక్,వార్డు మెంబర్ సూరపల్లి వెంకటేశం,పిఎసిఎస్ స్పెషల్ ఆఫీసర్ తరుణ్,మండల వ్యవసాయ అధికారి పూజ,వ్యవసాయ విస్తరణ అధికారి నవ్య,ఆర్ఐ జుబేర్,జిపిఓ వెంకన్న,సంఘ కార్యదర్శి శేఖర్,వివిధగ్రామాల మాజీ సర్పంచులు,ప్రజాప్రతినిధులు ,రైతులు, లు,పాల్గొన్నారు.





## దేశం లో దళితులకు మతస్వేచ్ఛ హక్కు లేదా?

**ఆదిజాంభవ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు జెరిపోతుల జహంగీర్**



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

క్రైస్తవ మతాన్ని స్వీకరించిన బీసీలు, ఎస్టీలు, అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల పరంగా లేని ఆంక్షలు దళితులకు మాత్రమే ఎందుకని ఆదిజాంభవ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల జహంగీర్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి హోటల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన వర్గాల మాదిరిగా దళితులకు మతం మారే స్వేచ్ఛ లేదా అని ఆయన అన్నారు. దళితులను దేవాలయాల్లోకి రావద్దన్న కారణంతో క్రైస్తవులు వారిని చర్చిల్లోకి తీసుకెళ్ళారని ఆయన అన్నారు. ఆనాడు దళితులను దేవాలయాల్లోకి రావద్దన్నారు నేడు ఇంకో దేవాలయానికి వెళ్ళవద్దని అంటున్నారు. ఈ వివక్ష దళితుల పైనే ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14,15, మరియు 25 ప్రకారం దళితులకు మతాన్ని ఎంచుకునే స్వేచ్ఛ హక్కులు ఉండాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను పునః పరిశీలన చేయాలని ఆయన కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా లభించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో క్రైస్తవ నాయకులు బాబు , కృష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల దిష్టిబొమ్మ దగ్ధం

**అక్షరకలం చౌటుప్పల్**

సంస్థాన్ నారాయణపురం మండలం పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లును కేంద్రం ప్రవేశపెడితే ఆ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, ఇతర పార్టీలు వ్యతిరేకించినందుకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల,దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత దిశగా ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేస్తుంటే మహిళా వ్యతిరేక శక్తులు మహిళలను కేవలం వంటింటి కుందేలుగా చూస్తూ వారి ఓట్లతోటి గద్దెనెక్కి వారిని ఉచిత బస్సులకు పరిమితం చేయాలని కుయుక్తులతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకం చేయడం అనేది మహిళలను తీవ్రంగా అవమానించినట్టుగా భారతీయ జనతా పార్టీ పరిగణిస్తుందని అన్నారు. అనంతరం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, మండల నాయకులు కట్కూరి లక్ష్మీ, వెంకటేష్ గౌడ్, భూసా శీను, బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్, సూరపల్లి జవహర్, మూడవ వార్డు సభ్యులు సింగం బిక్షపతి, అచ్చిని రవి, అచ్చిని ప్రవీణ్ బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారమే ముఖ్యం --ఐసిడిఎస్ పిడి కృష్ణ వేణి

**అక్షరకలం నల్గొండ**



ప్రతి ఒక్కరు మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టిక ఆహారమే ముఖ్యమని ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డు షేర్ బంగ్లా సెక్టార్ పరిధిలో పోషన్ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి కృష్ణవేణి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే మహిళలు విద్యార్థి దశ నుంచి పౌష్టికారం తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతంగా ఉండే బిడ్డకు జన్మనిస్తుందని తెలిపారు. తద్వారా పిల్లలు కూడా ఎలాంటి జబ్బులకు ఆస్కారం లేకుండా జన్మిస్తారని పేర్కొన్నారు. సమాజంలో ఉండే ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారని అందిస్తుందని తెలిపారు. ఈ పౌష్టికాహారాన్ని ప్రతి మహిళా, గర్భిణీ, చిన్న పిల్లలు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులైన గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల, సూపర్వైజర్ మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు కౌసర్ బేగం, జ్యోతి, ఎన్. జ్యోతి, అజీమా, పీ. సరస్వతి , ఎం. నాగమణి, రమాదేవి, సునీత, ఎం. సరిత, మల్లిక, సరస్వతి, సుజాత, కే. పద్మజా, పద్మ, పద్మావతి , సిహెచ్. విజయ, ఈ.సునిత తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 18:**



ఈ రోజు చిన్నకోడూరు మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమాఖ్య సంఘము మీటింగ్ లో ముఖ్య అతిధిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ కోటి మంది మహిళాలను కోటిశ్వరులను చేయాలానే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానాన్ని గ్రామ స్థాయిలో ప్రతి మహిళకు తెలియజేసి ప్రభుత్వం మహిళాలకు ఇస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి మహిళకు అందేలా చూడాలన్నారు అంతేకాకుండా ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వడ్ల కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా సరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు తూకం వేసి వెంటనే రైస్ మిల్లుకు పంపేల చర్యలు తీసుకుంటూ రైతులకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలన్నారు.

## గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు

### వార్డ్ లలో కందకం, మోరి పనులు

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**అక్షరకలం చౌటుప్పల్**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కేసారం కాలనీలో పది సంవత్సరాల నుండి పరిష్కారం కానీ మంచినీటి సమస్యను సర్పంచ్ పట్టించుకోని కొత్త పైప్ లైన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్లైన్,3,4,6 వార్డ్ లలో కందకం మోరి పనులు,అనేక గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్నారు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం సభ్యులు. ఈ నేపథ్యంలో గ్రామ సమస్యల అన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ గ్రామ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సూర పెల్లి వెంకటేష్,పందుల యాదగిరి గౌడ్,సింగం బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,బద్దుల మురళి యాదవ్,మారగోని శంకర్ గౌడ్,ఎండీ అర్షద్,బానోతు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.







అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మండిపోతున్న భానుడు

## అల్లాడుతున్న జనం వడదెబ్బపై అప్రమత్తత అవసరం

అక్షరకలం దేవరకొండ

ఎండలు మండిపోతున్నాయి. గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగిపోవడంతో జనం బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్జనంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు స్వయం నియంత్రణ, తగిన జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.




### అప్రమత్తంగా ఉండాల్సిందే..

వేసవి తాపం నుండి రక్షణ పొందేందుకు నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత గరిష్టంగా ఉంటోంది. ఈ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా తలకు రుమాలు వంటివి ధరించాలని సూచిస్తున్నారు.





### జాగ్రతలు...

శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, దోసకాయ లాంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. ఎండలో తిరిగే వారు మద్యం, కెఫీన్ ఎక్కువగా ఉండే కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. ఇవి శరీరంలోని నీటిని త్వరగా ఖర్చు చేస్తాయి.

### చిన్నారులు, వృద్ధుల పట్ల జాగ్రత్త...

చిన్న పిల్లలు, వృద్ధులపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వారిని వీలైనంత వరకు ఇంట్లోనే ఉంచాలి. ముఖ్యంగా పార్కింగ్ చేసిన కార్లలో చిన్న పిల్లలను వదిలి వెళ్లడం ప్రమాదకరమని, లోపల ఉష్ణోగ్రత వేగంగా పెరిగి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### వడదెబ్బ లక్షణాలు - ప్రథమ చికిత్స...

తీవ్రమైన జ్వరం రావడం (104 డిగ్రీల ఫారెన్హీట్ కంటే ఎక్కువ), తల తిరగడం, వాంతులు కావడం, చెమట పట్టడం ఆగిపోవడం వంటివి వడదెబ్బ లక్షణాలు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే బాధితుడిని చల్లని ప్రదేశానికి చేర్చి, తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి. వెంటనే ఓ అర్ ఎస్ లేదా ఉప్పు, చక్కెర కలిపిన నీటిని తాగించాలి. పరిస్థితి విషమిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తరలించాలి. ప్రజలు ఈ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉంటేనే వేసవి తాపం నుండి మనల్ని మనం కాపాడుకోగలమని వైద్య రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

### బయటకు రావాలంటేనే భయమేస్తోంది...(కె. లక్ష్మయ్య, రైతు)

పొలం పనులకు వెళ్దామంటే పది గంటలకే ఎండ దంచికొడుతోంది. గతంలో కంటే ఈసారి వేడి ఎక్కువగా ఉంది. గొడుగు వేసుకున్నా సెగ తట్టుకోలేకపోతున్నాం. మధ్యాహ్నం వరకు పనులు ముగించుకుని ఇంటికి వచ్చేస్తున్నాం.

### బయటకు పంపలేకపోతున్నాము ...(ఆర్. సునీత, గృహిణి)

"పిల్లలకు సెలవులు ఇచ్చారు కానీ ఎండ వల్ల వాళ్లను బయటకు పంపలేకపోతున్నాం. ఇంట్లో ఫ్యాన్లు తిరిగినా వేడి గాలే వస్తోంది. పిల్లల ఆరోగ్యానికి భయమేసి ఓఆర్ఎస్, మజ్జిగ ఎప్పుడూ అందుబాటులో ఉంచుతున్నాం.

### -జనం ఉండటం లేదు...(మహమ్మద్ అన్వర్, ఆటో డ్రైవర్)

ఎండ ధాటికి మధ్యాహ్నం పూట రోడ్ల మీద జనం ఉండట్లేదు. దీనివల్ల గిరాకీలు తగ్గిపోతున్నాయి. ఆటోలో కూర్చుంటే వేడి ఆవిర్లు వస్తున్నాయి. దాహానికి ఎంత నీళ్లు తాగినా సరిపోవట్లేదు.

### నిర్లక్ష్యం వద్దు.. ప్రాణాపాయం కావచ్చు...(డాక్టర్ ఎం.విజయ్ కుమార్ )

వడదెబ్బ అనేది కేవలం అలసట మాత్రమే కాదు, అది శరీర అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. బాడీ టెంపరేచర్ 104 డిగ్రీల ఫారెన్హీట్ దాటినప్పుడు మెదడు, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ఎండలో తిరిగేటప్పుడు తలనొప్పి, వాంతులు అనిపిస్తే వెంటనే నీడకు చేరుకోవాలి. కేవలం నీళ్లు మాత్రమే కాకుండా, శరీరానికి అందవలసిన సోడియం, పొటాషియం కోసం ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగడం చాలా ముఖ్యం. ముఖ్యంగా గుండె జబ్బులు, బిపి ఉన్నవారు ఎండలో తిరగకుండా ఉండటమే క్షేమం.

## కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి విశ్వనాథ్ దిలీప్ రావు



అక్షరకలం దేవరకొండ




దేవరకొండ న్యాయస్థానంలోని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వార్షిక తనిఖీలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు విచ్చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదటగా బార్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి న్యాయమూర్తి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు న్యాయవాదులు చొరవ చూపాలని, సామాన్యులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.వి.ఎస్ హరీష్ బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ, డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ తరఫున అధ్యక్షుడు సన్నాయిల ఉమామహేశ్వర్, కార్యదర్శి వనం జగదీశ్వర్, సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నెమ్మికంటి గౌరీ శంకర్, రమాశంకర్, శోకత్ అలీ, ఇంద్రవరప్రసాద్, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఉప్పలపహాడ్ గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ చిన్నం బీరప్ప




ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం సర్పంచ్ చిన్నం బీరప్ప చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా నెలకొల్పిన ఐకెపి సెంటర్ ను ప్రతి రైతు వినియోగించుకోవాలని అలాగే చుట్టుపక్కల ఉన్న గ్రామాలు పారుపల్లి,మోదుబావి గూడెం,టీ రేపాక రైతులు వినియోగించుకోవాల్సిందిగా కోరనైనది అదే విధంగా దళారులకు ఇచ్చి మోసపోవద్దని కూడా రైతులను కోరనైనది ఇట్టి కార్యక్రమంలో టీ రేపాక సర్పంచ్ బండ శీను,పారుపల్లి సర్పంచ్ మాధవి శ్రీనివాస్, ఉప్పలపహాడ్ ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి, గ్రామ సంఘం బంధం అధ్యక్షురాలు తీగల స్వప్న, వార్డు సభ్యులు గంగాపురం పరమేష్ ,చిన్నం శ్రీనివాస్ ,రాంపాక నరసయ్య , ఆత్మకూర్ (ఎం) ~ాజూఎ నరసింహ, సీసీ కొమురయ్య , సీసీ లోడ వెంకటేశ్వర్లు సీసీ హరిబాబు ,మాజీ ఎంపీటీసీలు మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా గ్రామ నాయకులు రైతులు లగ్గాని బాలరాజు,సాయి రెడ్డి మల్లారెడ్డి, సాయి రెడ్డి చంద్రారెడ్డి,తీగల అశోకు, గంధమాల శ్రీను ,లోడ బిక్షం ,లోడ శ్రీకాంత్, గుమ్మడిల్లి సోమ మల్లయ్య, మహమ్మద్ ఇక్బాల్ ,లగ్గాని వెంకన్న, చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల రైతులు హమాలీ కూలీలు ఐకేపీ సెంటర్ నిర్వాహకులు మర్యాల నాగభూషణ్ గుప్త ,చిన్నం అలివేలు, గ్రామ కారోబార్ కడగంచి ఆంజనేయులు, మహిళా రైతులు గ్రామస్తులు పాల్గొని ప్రారంభించుకోవడం జరిగింది,

## త్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని వారికి టౌన్ ఏసిపి కౌన్సిలింగ్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో హెల్మెట్ లేకుండా ట్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ..రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## చిన్నారులు, గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

### సూపర్‌వైజర్ విజయలక్ష్మి

### మడమడక అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ పక్షం' కార్యక్రమం

### బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన కల్పించిన డి.సి.పి.యు

అక్షరకలం దేవరకొండ

ప్రతి ఒక్కరూ నిత్యం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మడమడక గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహిస్తున్న 'పోషణ పక్షం' ప్రోగ్రాంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సిరిధాన్యాలతో పాటు మన పరిసరాల్లో లభించే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుండి రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు (వెయ్యి రోజుల కాలపరిమితి) చాలా కీలకమని, ఈ సమయంలో తల్లి పాలతో పాటు అంగన్వాడీల్లో ఇచ్చే 'బాలామృతం' వంటి అనుబంధాహారం అందించాలని సూచించారు. 3 నుండి 6 ఏళ్ల లోపు పిల్లలకు ఆటపాటల ద్వారా మెదడు 90 శాతం అభివృద్ధి చెందుతుందని, ఈ వయసులో తల్లిదండ్రులు వారి ఎదుగుదలకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం డి.సి.పి.యు యూనిట్ సభ్యురాలు అంజలి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులకు, ప్రోత్సహించే వారికి చట్టరీత్యా కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. సర్పంచ్ శ్రీమతి కావటి అనూష ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ ఆర్. స్వామి నాయక్, పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు జయమ్మ, ఉషశ్రీ, ఆయా మంజుల మరియు పెద్ద సంఖ్యలో తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 18): జిల్లా కేంద్రంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు. టి.టి.డి కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి,పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ప్రజలకు చల్లని తాగునీరు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ జయలక్ష్మి నర్సింహులు యాదవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుర్వ నల్ల హనుమంతు,మాజీ ఛైర్మన్లు గట్టు తిమ్మప్ప,మాజీ జెడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబూ రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,వైస్ ఛైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పూజ చేస్తుండగా విషాదం

### చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి మృతి

హైదరాబాద్,

హైదరాబాద్ బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణించారు. వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజువారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా, వారు వచ్చేప్పటికే విజయలక్ష్మి మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు?న్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తరుగు, తాలు "సాకులు" వద్దు

**ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించం**

**అధికారుల ద్వారానే సమస్యల పరిష్కారం కావాలి**

**రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**అంతా కేంద్రాల్లోనే తేలాలని స్పష్టీకరణ**

**ధాన్యం కొనుగోళ్లపై నల్గొండలో సమీక్ష**

**మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని పిలుపు**

**నల్గొండలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి**

**439 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు**

**మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వెల్లడి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు,మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు. తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు.హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం





వస్తున్నందున ప్రతి సంవత్సరం సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 లక్షలు ఎకరాలలో బత్తాయి పండించగా, అది ఇప్పుడు 40 వేల ఎకరాలకు పడిపోయిందని, తిరిగి బత్తాయి పండించాలని, రైతులు సంఘటితంగా ఉండేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయాలని, రైతు ఎప్పుడు ఒంటరివాడిగా ఉండకూడదని అన్నారు. రైతాంగం కష్టాలలో ఉన్నప్పుడు వారి కష్టాలను దూరం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు.ధాన్యం సేకరణలో రైతులు, అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు వంతుల వారిగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మిల్లర్లకు సంబంధించిన బాయిల్డ్ రైస్ సమస్య ,ఇతర సమస్యలన్నింటిని రాష్ట్రస్థాయిలో చర్చించి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యసంగి లో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతిపాదించామని,ఇప్పటివరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు. మిల్లర్లు సమస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్యమైందని, శుక్రవారం చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారం అయిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలన్ని కల్పించామని, అవసరమైన లారీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు.

**-రైతులకు సహకరించాలి...**

అనంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతులను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని, అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు. అంతకుముందు చైర్మన్ సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చించారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ విషయంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే భవిష్యత్తులో రైతుకు మేలు కలుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లకు సంబంధం లేకుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించామని మాత్రమే ఉన్నాయని సాదా బై నామ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆదర్శ రైతు రామిరెడ్డి, రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్లు వెంకారెడ్డి భాస్కర్ రావు**



యాదాద్రి భువనగిరి అక్షర కలం

రబీ 2025-26 వరి ధాన్యం కొనుగోళ్ల విషయమై, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు , రైస్ మిల్లర్ల తో శనివారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకారెడ్డి లు మాట్లాడుతూ, వరిధాన్య కొనుగోళ్లు ముమ్మరం అవుతున్న సందర్భంగా, మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతులు చేసుకోవాలని, సరిపడా హమాలీలను నియమించి, దిగుమతులు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం రబీ 2024-25 సీఎంఆర్ గడువు పొడిగిస్తూ, డెలివరీకి అనుమతించినందున, వెంటనే రబీ సీఎంఆర్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి, జిల్లా మేనేజరు హరికృష్ణ, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## పవర్ హౌస్ లో ఫైర్ మాక్ డ్రిల్....



అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ లోని జెన్కో ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ ఆర్ఐ లు ప్రతాప్ నాయుడు , శ్రీనివాస్ రావులు మాట్లాడుతూ ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవ రావు ఉత్తర్వుల మేరకు నాగార్జునసాగర్ లోని ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా జెన్కో ఫైర్ విభాగానికి చెందిన అధికారులు, ఎస్ పి ఎఫ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో అనుకోకుండా అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను ఇలా అడ్డుకట్ట వేయాలి, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోవాలనే విషయంలో సాగర్ జెన్కో అధికారులు, ఫైర్ సిబ్బంది, నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్, జెన్కో ఎస్ పి ఎఫ్ సిబ్బందిలతో కలిసి ఫైర్ మాక్ డ్రిల్ ను నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనుకో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్, ఎస్ ఈ రఘురాం, డి ఈ లు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మేధో వికాసమే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం...

**ముఖ్యఅతిథిగా హాజరైన 5వ వార్డ్ కౌన్సిలర్ వయార్థ సాగర్ బాబు..**

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ 4 వ అంగన్వాడి సెంటర్ లో సూపర్వైజర్ గౌసియా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొండ మున్సిపాలిటీ 5 వ వార్డు కౌన్సిలర్ పయార్థ సాగర్ బాబు హాజరయ్యారు.






దేశవ్యాప్తంగా పోషకాహార లోపాన్ని నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పోషణ్ పక్వాడ 2026 పక్షోత్సవాలలో భాగంగా 4వ అంగన్వాడి సెంటర్ లో ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా సూపర్వైజర్ తెలిపారు. మనిషి మెదడు అభివృద్ధిలో 85 శాతం ఆరు సంవత్సరాల లోపే జరుగుతుందని అందుకే ఆ సమయంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రక్తహీనతను తగ్గించేందుకు చిరుధాన్యాల(మిల్లెట్స్) వినియోగంపై అవగాహన కల్పించారు. సాగర్ బాబు మాట్లాడుతూ పిల్లలను మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచి ఆటపాటల ద్వారా వారిని విద్యావంతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి శారదా దేవి, ప్రియాంక, రాజేశ్వరి, ఉమా, సుదర్శనమ్మ ఆయా సుజాత, అంగన్వాడి స్కూల్ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు గర్భిణీలు, బాలింతలు తదితరులు హాజరయ్యారు.

## నల్గొండ పట్టణాభివృద్ధిపై కమిషనర్ ప్రత్యేక నజర్

**మౌలిక సదుపాయాలు, ఆదాయ వృద్ధిపై కీలక ఆదేశాలు**

అక్షరకలం నల్లగొండ

నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఇంజినీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాలతో పాటు వార్డు అధికారులతో కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, వేసవి ఎండల దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారంలోగా ఈ పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. పట్టణంలోని రద్దీ ప్రాంతాల్లో తక్షణమే 'సమ్మర్ వాటర్ పాయింట్లు' ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని శ్మశాన వాటికలలో పారిశుధ్యం మెరుగుపరచాలని, తాగునీరు, వీధి దీపాల వంటి కనీస సదుపాయాలను వెంటనే కల్పించాలని తెలిపారు. పార్కుల్లోని ఓపెన్ జిమ్‌లకు మరమ్మతులు చేపట్టి, ఆయిలింగ్, గ్రీసింగ్ పనులు పూర్తి చేసి వారం రోజుల్లోగా ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మునిసిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు రెవెన్యూ విభాగం మరింత క్రియాశీలంగా పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఆస్తిపన్నుపై ప్రభుత్వం కల్పిస్తున్న 5 శాతం రిబేట్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని వార్డు అధికారులకు సూచించారు. అండర్ అసెస్‌మెంట్, అన్ అసెస్‌మెంట్ ఆస్తులను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావాలని, డోర్ నంబర్లు లేని ఇళ్లకు వెంటనే నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సులు, నీటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, పెన్షన్ దరఖాస్తులు సహా ఇతర పౌర సేవలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నల్గొండ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాములు, డిప్యూటీ ఈఈలు అశోక్, కార్తీక్, ఏఈలు దిలీప్, అసీం బాబా, ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, టీఎంసీ శ్రీనివాస్, వార్డు అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు



ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, వారోత్సవాల అమలు పై సమీక్షించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేర్చాలని సూచించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయాలని సూచించారు. వసతి గృహాల్లో గల మరమ్మతులను గుర్తించి, మరమ్మతులకు వెంటనే చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సిఎస్ కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల ప్రత్యేక అధికారులు , సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వారోత్సవ కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూడాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్‌లను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి......

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు....




మెదక్ /కొల్చారం ఏప్రిల్ 18(అక్షర కలం):-

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలునిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజలకు తేజశ్రీ సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18:

తెలంగాణ ఆత్మగౌరవానికి కించపరిచే విధంగా పార్లమెంట్ లో వ్యాఖ్యానించిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ, బ్రిటిషర్లు భారత్, పాకిస్తాన్ లను వేరు చేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ను వేరు చేశారంటూ బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభ లో తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తేజస్వి సూర్య క్షమాపణ చెప్పకుంటే ఆయన ఎక్కడ పర్యటించిన ఉద్యమకారులుగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆయన చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డు నుండి తొలగించాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ను కోరారు. అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తేజస్వి సూర్య ను సస్పెండ్ చేయాలని బిజెపి అధినాయకత్వాన్ని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, వేలాది మంది అమర వీరుల త్యాగాలతో, ఉద్యమకారుల పోరాటాలతో పార్లమెంట్ ప్రక్రియతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడాన్ని, దేశ విభజన ముడిపెట్టి, శత్రు దేశమైన పాకిస్తాన్ తో పోల్చడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను అవమానించేలా, అధికార మదంతో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య బాధ్యతరాహిత్య వ్యాఖ్యలు చేశారని, అతనిని వెంటనే పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు అనుచిత వ్యాఖ్యానాలు మానుకోవాలని సూచించారు. ఇదేవిధంగా ఆత్మగౌరవంపై విషం చిమ్మే వాక్యాలు చేస్తే, తెలంగాణలో బిజెపి పార్టీకి పుట్టగతులు ఉండవని స్పష్టం చేశారు. తేజశ్రీ సూర్య వ్యాఖ్యలు చేస్తున్న సందర్భంగా సభలోనే ఉన్న ఎంపీ ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రఘునంద రావు లు అతని వాక్యాలను ఖండించకపోవడం, కనీసం నోరు మెదకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, కార్యదర్శి కస్తూరి సూర్యం, నాయకులు బి ప్రభాకర్, జెడి బీరయ్య, సిహెచ్ వైకుంఠం, కే రాజిరెడ్డి, డి సాయిలు లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి, ఏప్రిల్ 18 అక్షర కలం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, బిల్లులు పొందాల్సిందిగా సూచించారు.




## మహిళలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం

బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్



మందమర్రి, ఏప్రిల్ 18 అక్షర కలం:

కాంగ్రెస్ పార్టీ మహిళలకు వ్యతిరేకమని పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన మహిళ బిల్లును వ్యతిరేకించడంతో స్పష్టమైందని బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ తెలిపారు. పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఓటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట గల కోల్ బెల్ట్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన నారీశక్తి, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన బిల్లును కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి సభ్యులు వ్యతిరేకించి, బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కచ్చితంగా మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ ఇంచార్జ్ దేవరనేని సంజీవరావు, నాయకులు రొడ్డ మోహన్, రంగు శ్రీనివాస్, శనిగరం శ్రీనివాస్, ఓదెలు, గాదె రాములు, మహిళ నాయకురాలు ప్రియాంక, సంధ్య, రజిత, శ్రీలత, రమ్య, రాణి, కమల, స్వరూప, నాయకులు దుర్గం సత్యంబాబు, గణపతి, ఓం ప్రకాష్, శంకర్ లు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారం కొరకు టిఎన్టియుసి కార్మిక బాట




బెల్లంపల్లి, ఏప్రిల్ 18 అక్షర కలం:

సింగరేణి పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం తోపాటు గనులు, ఓసిపి, సర్ఫేస్ విభాగాలలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ తెలిపారు. కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా శనివారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా మణి రామ్ సింగ్ మాట్లాడుతూ, సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సొంతింటి పథకం, పెర్క్స్ పై ఐటీ మినహాయింపు, మారు పేర్ల మార్పిడి తదితర పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించడం తోపాటు నూతన గనుల ఏర్పాటుకు కృషి చేయాలని, మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కోలిండియా మాదిరిగా కాంట్రాక్ట్ కార్మికులకు 1వ కేటగిరి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ పెరుగుదల చేయాలని, అధికారులకు ఇస్తున్న మాదిరిగా సింగరేణి కార్మికులకు సైతం సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డును 25 లక్షల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా 2017 నుండి అధికారులకు అమలు చేస్తున్న విధంగా 20 లక్షల రూపాయల గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం కాలపరిమితి ముగియనున్నందున 12 వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికుడు పదవి విరమణ పొందిన రోజునే అతనికి రావాల్సిన టర్మినల్ బెనిఫిట్స్ అదేరోజు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటిన్లో ఎల్పిజి గ్యాస్ కొరత కారణంగా కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తున్నారని, దీంతో ప్రమాదం జరిగి అవకాశం ఉన్నందున ఏరియా జిఎం స్పందించి, గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కైరిగూడ పిట్ కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు డి అంజన్న, గజ్జ దుర్గయ్య, గైన తిరుపతి, బోనగిరి కుమార్, శ్రీనివాస్, ఎండి అన్వర్, దుర్గం సోమయ్య, కొమురయ్య, ఎన్ ఓదెలు లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్




మంచిర్యాల, ఏప్రిల్ 18 అక్షర కలం:

మంచిర్యాల నగరపాలక సంస్థ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. మంచిర్యాల శుభ్రత, ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి పనులకు పురోగతి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిష్టాత్మక చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వినియోగించుకుని, డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు, నాయకులకు సూచించారు. స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ పెట్టం స్వరూప లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యులు బెంజిమెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, ఆత్మ చైర్మన్ మురళి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గట్టు స్వామి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు శంకర్, అశ్వక్, ప్రకాష్, మురళీధర్, ఎస్కే ఖలీద్ రౌఫ్, శ్రీనివాస్, రాజేష్, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధికారి, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## "అర్రైవ్ అలైవ్"లో భాగంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రత చైతన్యం

### విజేతలకు ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు -- అవగాహన పెంపుకు పిలుపు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 18. అక్షర కలం :

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం నింపుతోంది. ఇందులో భాగంగా కోయిలకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. కోయిలకొండ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాజి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు. రోడ్డు భద్రత అంశాలపై తమ ఆలోచనలు, ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీలను విజయవంతం చేశారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు జిల్లా పోలీస్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే అలవాటైన నియమాలు భవిష్యత్తులో ప్రమాదాలను



గణనీయంగా తగ్గిస్తాయని తెలిపారు. విద్యార్థులు తాము నేర్చుకున్న భద్రత నియమాలను తల్లిదండ్రులు, గ్రామస్తులు, వాహనదారులకు తెలియజేయాలని సూచించారు. అలా చేస్తే సమాజంలో సమగ్ర అవగాహన పెరిగి ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని, విద్యార్థుల చురుకైన పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన కోయిలకొండ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాజిని ఎస్పీ శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎంఇఓ, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ్ పోషణ పక్వాడ్ మరియు పోషణ అభియాన్ క్రమంలోపాల్గొన్న ఎంఎల్ఏ.తెల్లం.వెంకటరావు, ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

శనివారంనాడుదుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోని రైతు వేదికలోఐసిడిఎస్ఆధ్వర్యంలో జరిగిన పోషణ్ పోషణ మరియు పక్వాడ్ పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు ఐటీడీఏ పీవో బి రాహుల్ చిన్నారులలోపోషకాహారలోపాన్ని అధిగమించేందుకుప్రతిరోజుతీసుకునేఆప శరంస్థానంలోపోషకాలుమెండుగా ఉండే చిరుధాన్యాలుతీసుకోవడం వలన విటమిన్లు,ప్రోటీన్లు,ఖనిజ లవణాలు లభిస్తాయని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం.వెంకట్రావు,



అన్నారు.శనివారంనాడుదుమ్ముగూడెంవ ంండలంనరసాపురంగ్రామ ంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ్ పోషణ పక్వాడ్ మరియు పోషణ అభియాన్ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ బి రాహుల్ తోపాటుఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు మరియు రక్తం వృద్ధి ఎదుగుదల,రోగ నిరోధక శక్తి పెరిగి జీవ క్రియ మెరుగుపరిచి శరీరంసమర్థవంతంగాపనిచేయడానికి తప్పనిసరిగా ఈ చిరుధాన్యాలు క్రమం తప్పకుండా ప్రతిరోజు అందించాలని,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నుండి ఆహారం తెచ్చి పిల్లలకు ఇవ్వకూడదని,ఇంటిలో సహజంగా చేసిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలని ఆయన అన్నారు. చిప్స్,కురుకురే వంటి జంక్ ఫుడ్స్ కు బదులు శనగలు, పప్పులు,పల్లీలు చిరుధాన్యాలతో తయారైన పాప కార్న్,పండ్లు ఆరోగ్యకరమైన స్నాక్స్ నుఅందించాలనిఅన్నారు.పౌష్టికాహారంతో పాటు సరైన సమయానికి టీకాలనువైద్యసిబ్బందిచేచేయ ంంచాలని అన్నారు.అనంతరం ఐటీడీఏ పీవోబి.రాహుల్ మాట్లాడుతూ బేటి పడావో బేటి బచావో అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించి గర్భిణీ స్త్రీలు పుట్టేబిడ్డఆడపిల్లమగపిల్లలతెలుసుకోవడానికిఎక్కువశాతంప్రైవేట్ఆసుపత్రులకు వెళ్లి స్కానింగ్లు చేయించి ఆడపిల్లఉంటేగర్భధారణచేసుకుంటున్నారని అలా చేయడం చాలా నేరమని ఆడపిల్లగాని మగ పిల్లవాడు గాని పుట్టిన ప్రతి బిడ్డకు ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తున్నదనిఅన్నారు.చిన్నారులకు ఎక్కువ శాతం వారికి సులభంగా అరిగే చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తినిపించాలని,చక్కెర మరియుతీపిపదార్థాలకుదూరంగాఉంచాలని,అవి వాడడం వలన జ్ఞాపకశక్తిఆలోచనవికాసం,చిన్నపిల్లలకుదెబ్బతింటాయని,చిన్నపిల్లలకు మొబైల్ఇవ్వడంద్వారాకంటిచూపు,మెదడుఅభివృద్ధిపైచెడుప్రభావంచూపుతోందని,ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వడం వలన రోగనిరోధకశక్తిపెరిగిమెదడుఅభివృద్ధిచెందుతుందని,చిన్నపిల్లలను ఇంట్లో బయటఆడుకునేందుకువీలుకల్పించడంవలనశారీరకనైపుణ్యాలుమెరుగవుతాయని,తల్లిదండ్రులు ఎక్కువ సమయం చిన్న పిల్లలతో గడిపితే పిల్లల యొక్క మేధాశక్తి పెరిగి వారి అభివృద్ధికిఎదుగుదలకువ ార్గదర్శకులంఅవుతామనిఅన్నారు.అనంతరంగర్భిణీస్త్రీలకుసీమంతంనిర్వహించి,బేటి బడావో బేటి బచావో కిట్లు అలాగే నాలుగు సెక్టార్ల అంగనవాడిటీచర్లకు మొబైల్ ఫోన్లనుఅందించారు.ఈకార్యక్రమంలో డిడబ్ల్యువో స్వర్ణలత లేనినా, తాసిల్దార్ అశోక్ కుమార్,ఎంపీడీవో వివేక్, సిడిపిఓ జ్యోతి,మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఏపీఎం జగదీష్,మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ,సర్పంచులు కుంజ కనకరత్నం,మట్ట వెంకటేశ్వర్లు, పోడియం సుబ్బారావు,కల్లూరి ఆదినారాయణ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18:

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. 99 రోజుల ప్రజా





పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ – అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 102 ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లును అడ్డుకుంటే సహించేది లేదు...

సిరిసిల్ల అక్షర కలం



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చారిత్రాత్మక బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా శ్రేణులు సిరిసిల్లలో గర్జించాయి. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆమోదింపజేసి మహిళా సాధికారతకు బాటలు వేసిందని కొనియాడారు.అయితే, రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాల కూటమి ఈ బిల్లుపై విషం చిమ్మడం వారి మహిళా వ్యతిరేక ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. దేశాభివృద్ధిలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే సంకల్పంతో కేంద్రం అడుగులు వేస్తుంటే, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రతిపక్షాలు మహిళా బిల్లును వ్యతిరేకించాయి మహిళా మణుల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదు..,కార్యక్రమంలో పాల్గొన్నవారు...పల్లం అన్నపూర్ణ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేముల వైశాలి సిరిసిల్ల టౌన్ అధ్యక్షురాలు .దాసరి పూర్ణిమ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గుర్రం అనసూయ చింతాల్టన సర్పంచ్ తెగల జయశ్రీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# పిఎం అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18:

పిఎం అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,





మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకుని, అందరూ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వెలిపించారు. అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద వేతన కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ పోలగాని మృతి

## నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం,నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పోలగాని శ్రీనివాసరావు (57) హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు 1995లో లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పనిచేశారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ఖమ్మం నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని ఖమ్మం నగర పరిధిలోని బోనకల్ రోడ్డులో గల ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్ లో గల ఆయన స్వగృహానికి తరలించారు. నిజాయితీకి నిబద్ధతకు పేరుగాంచిన శ్రీనివాసరావు విధుల నిర్వహణలో అటు అధికారులు మన్ననలు ఇటు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. పోలీస్ శాఖలో ఆయన మంచి పేరు సంపాదించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎండలను సైతం లెక్కచేయకుండా తన విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ఈ మేరకు శ్రీనివాసరావు హైదరాబాద్ తరలించగా అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం ఉదయం ధంసలాపురంలో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.



### పలువురు ప్రముఖుల నివాళులు

ట్రాఫి క్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్రీనివాసరావు గౌడ్ మృతి చెందారని వార్త తెలుసుకొని పలువురు ప్రముఖులు నగర పరిధిలోని ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్స్ లోని ఆయన స్వగృహం కి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన మృతి పోలీస్ శాఖకు తీరనిలోటని ఆ శాఖ అధికారులు, గోపా సంఘ నాయకులు, తోటి ఉద్యోగులు కొనియాడారు. నిజాయితీకి మారు పేరని శ్రీనివాసరావుని ప్రశంసించారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ప్రతాపరెడ్డి, పోలీస్ శాఖ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, రిటైర్డ్ ఏవో నూతక్కి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిపి మల్లయ్య స్వామి గౌడ్, సీఐ రథం భాను ప్రకాష్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, సీనియర్ న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావు గౌడ్, గోపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ శరత్ గౌడ్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ అమర గాని శ్రీనివాస్ గౌడ్ సైదులు గౌడ్ తదితరులు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# తమిళనాడు ఎన్నికల బందొబస్త్ నేపథ్యంలో హోంగార్డులకు మెడికల్ కిట్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణీ.....

- ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి...

- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....



మెదక్ /కొల్చారం ఏప్రిల్ 18(అక్షర కలం):-

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా నుండి విధులకు వెళ్తున్న 18 మంది హోంగార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెడికల్ కిట్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, రంగా నాథ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఆర్ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

# మెదక్‌లో రోడ్డు భద్రతా చైతన్య రథం ప్రారంభం..,..

- ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి......

- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.....



మెదక్/ కొల్చారం ఏప్రిల్ 18(అక్షర కలం):-

రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రారంభించిన చైతన్య రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనుందని, ముఖ్యంగా జనసంచారం అధికంగా ఉండే జంక్షన్‌లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై ప్రజలకు వివరణ ఇవ్వనున్నారు. అదే సమయంలో సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని పూర్తిగా కూదుపేసే ప్రమాదమని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అవగాహనతో పాటు నియమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎఆర్ డియస్పి రంగా నాథ్, సీఐ లు మహేష్, జర్జ్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగ్లీపై ఆరోపణల్ని ఖండిస్తున్నాం..

ప్రధాన నిందితుల్ని విచారించి బాధితులకు న్యాయం చేయాలి

బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా హరినాయక్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: బంజారా బిడ్డ, ప్రముఖ సింగర్ మంగ్లీపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తున్నారని,వాటిని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది భూక్యా హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగ్లీపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగిందని తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, సాక్ష్యాలను చూపాలి. కోర్టు శిక్షిస్తుంది. అలాగాకుండా వ్నెడియా సమావేశం పెట్టి చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంగ్లీ భవిష్యత్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. ప్రధాన నిందితుడిని విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కంపెనీలో మంగ్లీ వాటా ఉందా, బోర్డు డైరెక్టర్‌గా ఉందా అనే విషయాలు తేలకుండా ఆమెపై ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. నిన్ను వదలనంటూ ఏకవచనంతో మాట్లాడడం సరికాదని, న్యాయవాద వృత్తికే సుబ్బారావు కళంకం తెస్తున్నాడని ఆరోపించారు. సాక్ష్యాలు ఉంటే పోలీసులకు అప్పగిస్తే వారే విచారణ జరుపుతారని అన్నారు. అలాగాకుండా బంజారా బిడ్డపై అవాస్తవమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ధరావత్ వీరన్న మాట్లాడుతూ మంగ్లీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అన్నారు. తానే బాధితుల తరుపున ఉంటానని మంగ్లీ చెప్పిందనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. న్యాయవాది బాణోత్ మణిమాల మాట్లాడుతూ మంగ్లీపై ఆరోపణలు బంజారా జాతికి ఘోరమైన అవమానమన్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం చేతకాదని, ట్యాక్స్‌లకు కట్టకుండా తప్పించుకు తిరుగుతున్న వారిని ఏం చేయలేకపోతున్నారని, దేశంలో నెంబర్‌వన్ సింగర్‌గా ఎదుగుతున్న బంజారా బిడ్డపై మాత్రం అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లంబాడీలపై ఎందుకు కక్ష్య కట్టారని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మంగ్లీపై లేనిపోని అరోపణలు చేస్తే బంజారా జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు...

- భూగర్భ తవ్వకాలు జరిపే ముందు సీబియుడి యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి......

- రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి.....

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 18(అక్షర కలం):-

శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబిడ్ అప్ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (డోట్ ) రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం.తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా యాప్ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్నఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు.భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని




దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (జీపీర్ వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరి. గా వివరించారు.భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (జీపీర్ ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు.యంత్రాలను (జేసీబీ ) వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు.

-నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలి....

అప్రమత్తతలోభాగంగా తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,.ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం, ఈ ఈ పి ఆర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ ( ఎస్ పి ఎస్ ) అసోసియేషన్ ఇచ్చిన ధర్నా నోటీసును ఆపాలి అని తెలియపరచిన : ఆరోగ్య శాఖ మంత్రి





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : ( డి ఎం ఈ ) కార్యాలయం నందు బెడ్సెట్ కార్మికుల సమస్యలు , కనీస వేతనము 26000/- ఇవ్వాలి అని , ఉద్యోగ భద్రత కల్పించాలి అని ( ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ) లో కార్మికులను విలియం చేయాలి అని హెల్త్ కార్డు ఔ ఈఎస్ఐ కార్డు సౌకర్యం కల్పించాలి అని మొదలగు షరతులతో కూడుకున్న లెటర్ సమ్మె నోటీస్ ఉదయం ఇచ్చిన తరుణంలో నిన్న సాయంకాలం తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం పిలిచి మాట్లాడుతూ జూన్ నెల ఆఖరికి మీకు ఇప్పుడు ఉన్న వేతనం కాకుండా అదనంగా కూడిన వేతనంతో జీతాలు వస్తాయి అని తప్పనిసరి మీ యొక్క సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి వారితో మాట్లాడి పరిష్కరించే దిశగా చేస్తామని తెలియపరిచి సమ్మె నోటిస్ విరమింప చేయాలి అని ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ తో అన్నారు . మేము తెలియపరిచిన ప్రధానమైన న్యాయమైన షరతులను ప్రభుత్వం ఆలోచన చేసి అమలుపరిచే రీతిగా స్పష్టమైన హామీ ఇస్తే ధర్నా ను విరమంపా చేస్తాము అని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్న బొస్క నరేష్ తెలియపరిచారు . తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం మాకు మరొకసారి ఈ నెల ఆఖరి లేదా వచ్చేనెల మొదటి వారంలో కలవాలి అని తెలియపరిచారు . ఇప్పటికీ గత రెండు సంవత్సరం నుండి తీవ్రంగా నష్టపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలన పడ్డాయి అని మా కార్మికుల పక్షాన మాటలు రూపంలో రాజకీయ నాయకులు , ప్రభుత్వాలు , ఉన్నత అధికారులు కపట ప్రేమ చూపిస్తూ మీ వల్ల హాస్పటల్ కు కాయకల్ప , లక్ష్య ఇలా అనేకమైన అవార్డులు వస్తున్నాయి . ఆస్పటల్ నందు మీరు కీలకం అని మాటలు మాత్రమే చెప్తున్నారు . కనీ కార్మికుల పక్షాన ఏ ఒక్కరు ఆలోచన చేసే విధంగా ఉండటం లేదు అని ఆవేదన వ్యక్తపరిచినారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలో ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న మా యొక్క నిరుపేదలు శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ గా హాస్పిటల్ నందు పనిచేస్తూ చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులు పడుతూ అనునిత్యం ప్రభుత్వ ఆస్పటల్ లో దేవాలయం గా భావించి పరిశుభ్రపరిచే విధంగా రక్షణ గా ఉండే విధంగా పేషంట్లను కాపాడుకునే విధంగా సేవలందిస్తున్నాము . కరోనా మహమ్మారి వచ్చిన తరుణంలో కట్టుకున్న భర్త , కట్టుకున్న భార్య , కన్న కొడుకులు ఔ బిడ్డలు కూడా కరోనా వచ్చిన పేషెంట్ దగ్గరికి రాకుండా ఆమడ దూరంలో ఉన్న రోజులలో మేము శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ విధులు నిర్వహిస్తూ అటువంటి వారికి కూడా సేవలు అందించాము ఆనాడు మమ్మల్ని అందరూ ఆకాశం కి ఎత్తిన రీతిగా మాటలు చెప్పారు తప్ప మా కార్మికుల స్థితిగతులు ఉద్యోగ భద్రత కనీస వేతనం మరియు ప్రాముఖ్యంగా మా మహిళా కార్మిక సోదరీలకు వేతనముతో కూడుకున్న నెలసరి ఔ ప్రసూతి సెలవులు విషయంలో కూడా ఏ ఒక్కరు న్యాయం చేయడం లేదని రాష్ట్ర అధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రి సైదయ్య , చిన్న బోస్క నరేష్ లు దుయ్యబట్టారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి గొర్రె నాగరాజు , హైదరాబాద్ సెంటర్ గాంధీ హాస్పిటల్ ఎస్ పి ఎస్ నాయకులు ఆనంద్ , మురళి , వేరు వేరు జిల్లాల నుండి వచ్చిన నాయకులు అనిల్ , నాగరాజు, శ్రావణ్ , సైదులు తదితరులు పాల్గొన్నారు .

# తాగు నీటి కోసం అల్లాడుతున్న ప్రజలు...

నెలరోజులుగా మూతపడ్డ ఆర్వో ప్లాంట్.

సింగరేణి, అధికారుల పనితీరుపై మండిపడుతున్న గ్రామస్తులు...

అక్షర కలం/ పినపాక.

వేసవి ఎండలు భగ్గుమంటున్న వేళ మణుగూరు మండలానికి చెందిన కొండాయిగూడెం గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి యాజమాన్యం మరియు స్థానిక అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవు తోంది. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన ఆర్వో ప్లాంట్ నెలరోజులుగా పనిచేయకపోవడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ తాగునీటి శుద్ధి కేంద్రం



గంటకు 250 లీటర్ల నీటిని అందించే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, సాంకేతిక లోపాల పేరుతో నెల రోజులుగా మూతపడిపోయింది. దాదాపు 300 కుటుంబాలకు ఉపయోగపడే ఈ ప్లాంట్ మరమ్మతులు లేక అలంకారప్రాయంగా మారడం గమనార్హం.ప్రజలు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "సింగరేణి సంస్థ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్న నిధులు నిజంగా ప్రజలకు ఉపయోగపడుతున్నాయా? లేక కేవలం కాగితాలపైనే పరిమితమ వుతున్నాయా?" అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.నీటి కోసం మహిళలు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొనగా, రోజువారీ అవసరాలకే నీరు దొరకడం కష్టంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, సింగరేణి యాజమాన్యం స్పందించి తక్షణమే ఆర్వో ప్లాంట్‌ను మరమ్మతులు చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన తాగునీటి సమస్యను ఇంతలా నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి..

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం. వంశీని,మరియు డివి.శంకర్రావు,ని అభినందించిన తలసాని.శ్రీనివాస్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జివి. రామిరెడ్డి,



అక్షర కలం / భద్రాచలం

హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్,జూనియర్ మరియు మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఇంటర్నేషనల్ పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు సన్మానం చేస్తున్న సందర్భంలో మోడెం వంశీకి మరియు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డివి శంకర్రావు ని సాలువాతో సత్కరించి ఘనంగా అభినందించడం జరిగింది.ఇంతటి విజయాలు సాధించిన వీరిద్దరూ భవిష్యత్తులో కూడా ఇంకా మరెన్నో



విజయాలను కూడా సాధిస్తూ ఎంతమంది క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తూ ఇండియాకి కీర్తి ప్రతిష్ట తీసుకురావాలని వారి సందర్భంగా మాట్లాడడంజరిగిందిఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్,ప్రధాన కార్యదర్శి, జివి రామిరెడ్డి,జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి,మరియు జిల్లా క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతు ఏడ్చిన దేశం బాగుపడదు'.. కేంద్రంపై ఫైర్ ఐన సాదుల పవన్ కుమార్



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 18:

తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ మహాధర్నా కార్యక్రమం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు ఎండీ వహాబ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాదూరి విజయ్ మోహన్,నారాయణరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు చిటుకుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సాదుల పవన్ కుమార్ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు పూర్తిగా ప్రజా వ్యతిరేకమని గమనించారు. ముఖ్యంగా రైతులను మోసం చేస్తూ,వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటామని. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన దేశం ఎప్పటికీ బాగుపడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా, ఒప్పంద శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. యువత, రైతులు, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 18:

నంగునూర్ మండలం పాలమాకుల గ్రామం లో మండుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్ శనివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూలీలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో తరచూ నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతనంగా గ్రామానికి వచ్చిన పంచాయతీ సెక్రటరీ ఉపాధి హామీ కూలీలకు పరిచయం చేసుకుని పని ప్రదేశం వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏ కనకరాజు, టి ఏ శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ తేజస్వీ ని భర్తరఫ్ చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ పాకిస్తాన్ తో పోల్చడం సరికాదు**

**సిద్దిపేట పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిజేపీ ఎంపీ తేజస్వీ దిష్టిబొమ్మ దగ్ధం**

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్**

అక్షర కలం సిద్ధిపేట ఏప్రిల్ 18:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుపై మొదటి నుండి బీజేపీ అవమానించేలా వ్యవహరిస్తోంది అని ఇప్పుడు బీజేపీ ఎంపీ తేజస్వీ చేసిన వ్యాఖ్యలతో మరోసారి బయటపడింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేటలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణం కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ప్రశ్న త్యాగాలు చేసి అమరులు అయ్యారని అన్నారు. అందరి త్యాగాలతో నాడు సోనియాగాంధీ గారు గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు అని అన్నారు. అలాంటి రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్యను వెంటనే భర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారతదేశం–పాకిస్తాన్ విభజనతో పో ల్చడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు. గతంలో ప్రధాని మోదీ తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని తెలంగాణ ప్రజలను అవమానించారని తాజాగా బీజేపీ ఎంపీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ నైజం బయటపడింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి బీజేపీకి చెందిన ఇద్దరు మంత్రులు ఉండి కూడా తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడిన ఎంపీ తీరును ఖండించకపోవడం దారుణం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అగౌరవపరిచేలా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాకి ఆనంద్, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి,గయాజుద్దీన్, వహాబ్, రషద్,అర్షద్,హుస్సేన్, అజ్మత్, సంతోషి,పద్మా రెడ్డి,సనా రజిని, అంజి రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.





# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి!

## రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి

## రాష్ట్ర విద్యా సదస్సు గోడపత్రికను ఆవిష్కరించిన డీఈవో ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 18:

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేట లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతి రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి దామెర రాజయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభంలో ఉన్నదన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో వందల సంఖ్యలో ప్రభుత్వ బడులు మూసివేతకు గురవుతున్నాయని,సమానమైన విద్యను అందించకుండా వివిధ రకాల పాఠశాలలను నెలకొల్పి అసమాన విద్యను అందిస్తూ పాలకవర్గాలు సమాజంలో అంతరాలు పెంచుతున్నారన్నారు. విద్యను అందరికీ సమానంగా





అందించాలనే గురుతర బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకున్నట్లుగా ఉన్నదని అన్నారు.ఇట్లాంటి సందర్భంలో రాష్ట్రంలో అందరికీ సమానమైన,నాణ్యమైన విద్య అందే విధంగా నైబర్హుడ్ స్కూల్స్,కామన్ స్కూల్ విద్యా విధానం ప్రవేశపెట్టాలనే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్,గౌరవ అతిథిగా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారు.సదస్సులో "నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై ఏఐఎఫ్ఆర్టీఈ జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్ తెలంగాణలో అసమాన విద్య విద్యారంగంలో సంక్షేమం"పై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతగింది కాశీం,పశ్చిమాషియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అను అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్ ప్రసంగించనున్నారని తెలిపారు.టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకుఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయాలని కోరారు.రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు కనకయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ ఉపాధ్యాయులు వెంకట్, సర్దార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న ఎండీ జరీన ను పరామర్శించిన ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 18:

చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామంలో గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న ఎండీ జరీన ను ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద కుటంబానీకి చెందిన జారిన కు అన్నివిధాలుగా అండగా ఉంటామని ఈ విషయాన్నీ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్దలు మైనంపల్లీ హన్మంత్ రావు దృష్టికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబెర్ అక్కి తిరుపతి, కాంటెస్టేడ్ సర్పంచ్ క్యాండిడేట్ మహంకాళి యాదగిరి, మహంకాళి మల్లేశం,ప్రసాద్, వేల్పుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ;

## ...పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,18)

నారాయణపేట జిల్లా, మక్తల్ మున్సిపాలిటీలో ఆరో వార్డు మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు. శనివారం రోజున మక్తల్



మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి, ఎన్నికల సరళి మరియు పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో మాట్లాడిన ఎస్పీ, పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని సూచించారు. గతంలో ఆరో వార్డు ఎన్నికల అభ్యర్థి మరణం కారణంగా ఈ వార్డుకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వృద్ధులు, మహిళలు మరియు దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలని తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా పోలీసు శాఖ హై అలర్ట్‌లో కొనసాగాలని, శాంతి--భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు కూడా సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి తోడ్పడాలని కోరారు.మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు, పోలీసు సిబ్బంది ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సమయపాలన ప్రతి పోలీసుకు తప్పనిసరి.....

**– శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం..**

**– చట్టం అందరికీ సమానం --- ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్....**



మెదక్/ కొల్చారం ఏప్రిల్18(అక్షర కలం):–

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు నిర్వహించిన పరేడ్ కార్యక్రమానికి ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం మరియు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలీసు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో పనిచేయాలని సూచించారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, చట్టాలపై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. చట్టం అందరికీ సమానంగా అమలులో ఉండేలా కృషి చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు.విధులను నిర్వర్తించే సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జర్జ్, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎసై లు, పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు

అక్షర కలం/ ఖమ్మం నగరం :

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమకారులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు . తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు . అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి , ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి , ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి , హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి మరియు 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , పగడాల నరేందర్ , లింగానబోయిన సతీష్ , బత్తిన మధు గౌడ్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , కొండ్రు రజనీకాంత్ , అజ్మీరావీరన్న , బానోతు రాంబాబు , గొట్టిపర్తి శ్రీనివాస్ , మోత్కురి వెంకటాచారి , అశోక్ సింగ్ , గాజుల రవి , ఎస్ కే యాకూబ్ , గాలి రాము , ఇనుప శీను , కొట్టే ఉపేందర్ , ఇనుప సుందర్రావు , పసుపులేటి శ్రీనివాస్ , రాజు , బాబురావు తదితరులు పాల్గొన్నారు .



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955